ఉప ముఖ్యమంత్రిని కలిసిన మక్తల్ ఎమ్మెల్యే

మక్తల్ అర్బన్, జనవరి 19 : తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్కను హైదరాబాద్‌లోని ప్రజాభవన్‌లో శుక్రవారం మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి మర్యాద పూర్వకంగా కలిశారు. మక్తల్ సమస్యలను వివరించారు. దీనికి సానుకూలంగా స్పందించారని ఎమ్మెల్యేఓ ప్రక టనలోతెలి పారు.

మల్లుభట్టి విక్రమార్కను కలిసిన ఎమ్మెల్యే

క్యాంప్ కార్యాలయంలో వినతులు స్వీకరించిన ఎమ్మెల్యే

మహబూబ్‌నగర్‌టౌన్, జనవరి 19 : జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో శుక్రవారం స్థానిక ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి ప్రజల నుంచి వినతులు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వీకరించిన ఫిర్యాదులను సంబంధిత అధికారులు పంపిస్తామన్నారు. ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. సంబంధిత కార్యాలయంలో అధికారులకు ఫిర్యాదులు అందించాలని సూచించారు.అ ధికారులుత్వ రగాపరి ష్కరించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు.

ప్రజల నుంచి వినతులను స్వీకరిస్తున్న ఎమ్మెల్యే యెన్నం

క్రైం ఖబర్

వేర్వేరుగా ఇద్దరు మహిళలు అదృశ్యం

భూత్పూర్, జనవరి 19 : మండలంలోని వెల్కిచర్ల గ్రామానికి చెందిన దేవరకొండ జ్యోతి గురువారం రాత్రి 2గంటల సమయంలో ఇంటి నుంచి కన్పించకుండా పోయినట్లు తండ్రి కుర్మయ్య శుక్రవారం ఫిర్యాదు చేసినట్లు ఎస్సై శ్రీనివాసులు శుక్రవారం తెలిపారు. అదేవిధంగా పట్టణంలోని అమిస్తాపూర్‌లో పస్పుల శిరీష బుధవారం మధ్యాహ్నం ఇంటి నుంచి వెళ్లి శుక్రవారం వరకు తిరిగి ఇంటికి రాలేదని ఆమె తండ్రి పస్పుల చెన్నయ్య ఫిర్యాదు చేసినట్లు ఎస్సై పేర్కొన్నారు. ఇందుకు సంబందించి కేసులు నమోదుచే సినట్లుతెలి పారు.

జడ్చర్లలో బాలిక..

జడ్చర్లటౌన్, జనవరి 19 : మండలంలోని ఓ గ్రామానికి చెందిన ఓ మైనర్ బా లిక (14) అదృశ్యమైనట్లు వచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు. బాలిక ఈనెల 14న మధ్యాహ్నం ఇంటి నుంచి వెళ్లి తిరిగిరాలేదు. దీంతో కుటుంబసభ్యులు ఆమె కోసం గాలించినా ఆచూకీ లభించకపోవడంతో శుక్రవారం జ డ్చర్ల పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఓ యువకుడిపై అనుమానం వ్యక్తం చేశారు. ఈ మేరకు మిస్సింగ్ కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

విద్యుదాఘాతంతో యువకుడి మృతి

కృష్ణ, జనవరి 19 : విద్యుదాఘాతంతో యువకుడు మృతిచెందిన ఘటన శుక్రవారం మండలంలోని గుడెబల్లూర్ పరిధిలో చోటుచేసుకుంది. నల్లగట్టు సమీపంలో ఇటుకల బట్టి నిర్వహిస్తున్న రాయిచూర్ ఆంజనేయులు కుమారుడు వీరేశ్(21) విద్యుత్ షాక్‌తో మృతి చెందారు. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. రోజు వారి పనులు జరుగుతుండగా వీరేశ్ అక్కడికి వెళ్లి ఇటుకలను బట్టికి చేర్చడానికి హైడ్రాలిక్ ద్వారా తరలిస్తుండగా పైన ఉన్న విద్యుత్ తీగలు తాకడంతో హైడ్రాలిక్‌ను పట్టుకున్న వీరేశ్ విద్యుదాఘాతంతోఅ క్కడికక్కడేమృ తి చెందారు.

ఇసుక టిప్పర్ పట్టివేత

దేవరకద్ర, జనవరి 19 : వాగుల నుంచి ఇసుకను అక్రమంగా తరలిస్తున్న టిప్పర్‌ను పట్టుకున్నట్లు ఎస్సై వెంకటేశ్ తెలిపారు. మహబూబ్‌నగర్ రూరల్ మండలంలోని రామచంద్రపురం నుంచి ఇసుకను అక్రమంగా టిప్పర్ల ద్వారా శుక్రవారం దేవరకద్రకు తరలిస్తుండగా పట్టుకొని కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు. అనుమతులు లేకుండా వాగు నుంచి ఇసుక తరలిస్తే వారిపై చర్యలు తీసుకుంటామని ఎస్సై పేర్కొన్నారు.

ఫిల్టర్ ఇసుక తయారు చేస్తే చర్యలు

దేవరకద్ర, జనవరి 19 : గ్రామాల్లో ఎవరైనా ఫిల్టర్ ఇసుక తయారు చేస్తే చర్యలు తీసుకుంటామని తాసీల్దార్ శ్రీనివాసులు హెచ్చరించారు. శుక్రవారం మండలంలోని వెంకటయపల్లిలో ఫిల్టర్ ఇసుక తయారు చేస్తున్నట్లు గ్రామస్తులు ఫిర్యాదు చేయడంతో తాసీల్దార్ శ్రీనివాసులు, ఎస్సై వెంకటేశ్ సిబ్బందితో కలిసి గ్రామ సమీపంలోని వాగు వద్ద పరిశీలించి ఫిల్టర్ ఇసుకను తయారు చేస్తే చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు.

మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి

దామరగిద్ద, జనవరి 19 : ప్రతి ఒక్కరూ మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని స్థానిక పోలీసు స్టేషన్‌లో పోలీసులు శుక్రవారం ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా హెడ్ కానిస్టేబుల్ వెంకట్రాములుగౌడ్ మాట్లాడుతూ గ్రామంలో ప్రజలంతాక లిసిమెలిసిఉ ండాలనిసూ చించారు.

బహిరంగ ప్రకటన

తేది: 20-01-2024

ఇందుమూలముగా సమస్త ప్రజలకు తెలియజేయడమేమనగా నా క్లయింటు శ్రీ ఆర్. శ్రీనివాస్ తండ్రి ఆర్. వాసురామ్, వృత్తి వ్యాపారము, నివాసము బూర్గుపల్లి గ్రామము, జడ్చర్ల మండలము. మహబూబ్‌నగర్ జిల్లా గారి తరపున జారీ చేయు బహిరంగ ప్రకటన యేమనగా, మహబూబ్‌నగర్ జిల్లా, జడ్చర్ల మండలము, జడ్చర్ల గ్రామము మరియు శివారులోని సర్వే నెం. 304 నందలి ప్లాట్ నెంబరు.56, విస్తీర్ణము 150 చదరపు గజములు గల ప్లాటుకు నా క్లయింటు యజమాని పై కనబరచిన ప్లాటుకు సంబంధించిన లింకు దస్తావేజు నెం. 672/2000, ఎస్.ఆర్.ఓ., జడ్చర్ల ప్రస్తుతము నా క్లయింటు ఆధీనములో లేదు. పై కనబరచిన లింకు డాక్యుమెంటుకు సంబంధించి ఎవరికైనా ఏలాంటి అభ్యంతరాలు, అధికారములు, హక్కులు, ఆక్షేపణలు ఉన్న యెడల ఈ ప్రకటన వెలుబడిన నాటి నుండి (5) రోజులలోపు తమ ఆక్షేపణలను క్రింద కనబరచిన చిరునామాకు తెలుపగలరని ఇట్టి బహిరంగ ప్రకటన ద్వారా తెలియజేయనైనది.

పై ప్లాటుకు హద్దులు:

తూర్పు: 30 ఫీట్ల వెడల్పు రోడ్డు, పడమర: ప్లాటు నెం.63, ఉత్తరం: ప్లాటు నెం.55, దక్షిణము: ప్లాటు నెం.57.

గోపాల్ ఝువార్, అడ్వకేట్
జడ్చర్ల, సెల్: 9291211196

PUBLIC NOTICE

IN THE COURT OF THE HON'BLE IV ADDL. DIST. JUDGE, R.R. DIST. AT L.B. NAGAR

O.S. No. 775/2022

Between
Smt. Kistapuram Yellamma ...Plaintiff
AND
Smt. Chincheti @ Karry Padmamma & others ...Defendants
To
D. Satish S/o. Kistaiah
Aged about : 56 Yrs., Occ : Business, R/o.H.No.1-6-20/3, Mababoobnagar Town & Dist. ...Def.No.7

That the above named plaintiff has filed the suit for partition against the defendants herein in respect of the property bearing Sy. No. 240/UU admeasuring Ac. 2.23 gts., situated at Farooqnagar (V) & (M), R.R. Dist., bounded by E: Land of K. Veerappa W: Land of Satish N: R&B Pargi Road S: Land of Gopaiah & others. That the above case is posted to 24-01-2024 for your appearance failing which the Hon'ble Court may be proceed further in the interest of justice.

Sd/- D. CHITTARANJAN DAS
ADVOCATE
H.No.1-9-1122/13/3/C/1, #303-A, Bhageerathi Apts. Vidyanagar, Hyderabad-500044
Cell 9849 984131

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

CHANGE OF NAME

I, NEELAMMA alias T NEELAMMA alias KAGITALA LEELA, D/o T BALRAM, Qualification: SSC, Employed as MPHA(F), Primary Health Center, Peddamandadi Mandal, Government of Telangana, Emp ID No. 1736552, shall henceforth be known as T LEELA, W/o KAGITALA SURENDER

WANTED

★త్రివేణి హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం, జీతం: 18K. Ph: 9160900024/9640400073.

NT-319415-All

EDUCATION

★Admissions: రెగ్యులర్ & డిస్టెన్స్: డిగ్రీ, PG, B.Tech, M.Tech, D-Pharma, B.Pharma, B.Sc. (Agri.), B.Sc. (Nursing), B.Ed, B.Ped, MBA, MCA. Eligible for all Jobs. Ph: 8866977112, 339.

NT-319803-All

ప్రకటన

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

To Book your Classified
4 lines Advt
Rs. 200/- Only (B/W)
Additional Line 50/- Only
For Advertisement Enquiry
Please Contact...
9182777641
9182777654
9182777794

గణతంత్ర దినోత్సవానికి ఏర్పాట్లు చేయండి

• కలెక్టర్ రవినాయక్

మహబూబ్‌నగర్, జనవరి 19 : రిపబ్లిక్ దినోత్సవానికి అన్ని ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ రవినాయక్ అన్నారు. శుక్రవారం కలెక్టరేట్‌లోని తన చాంబర్‌లో జిల్లా అధికారులతో కలిసి జనవరి 26కు సంబంధించిన ఏర్పాట్లపై నిర్వహించిన సమావేశంలో మాట్లాడారు. గత ఏడాది మాదిరిగానే ఈసారి సైతం పోలీస్ పరేడ్ మైదానంలో జాతీయ జెండా పతాకావిష్కరణ, స్వతంత్ర్య సమరయోధులకు సన్మానం, సాంస్కృతిక కార్యక్రమాల ఏర్పాటు, ఉత్తమ సేవలందించిన ఉద్యోగులకు ప్రశంసాపత్రాల బహూకరణ వంటి కార్యక్రమాలు ఏర్పాటుకు, ఆయా శాఖల అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. ఈనెల 22వ తేదీలోపు వివిధ శాఖల అధికారులు శాఖల వారిగా అభివృద్ధి కార్యక్రమాల నివేదికలను తయారు చేయాలన్నారు. విద్యార్థులతో సాంస్కృతిక ప్రదర్శనలను ఏర్పాటు చేయాలన్నారు. స్టాల్స్ ఏర్పాటుతో పాటు శకటాలను ఏర్పాటు చేయాలని సూచించారు. ఉత్తమ సేవలు అందించిన ఉద్యోగులు, సిబ్బంది పేర్లను ముందుగా పంపించాలని కలెక్టర్ ఆదేశించారు. గణతంత్ర దినోత్సవం సందర్భంగా పబ్లిక్ అడ్రస్ సిస్టం, తాగునీరు, పూలతో అలంకరణ వంటివి ముందుగానే ఆయా శాఖల అధికారులు సిద్ధం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ శివేంద్రప్రతాప్, డీఆర్‌వో కేవీవీ రవికుమార్, జిల్లా అధికారులు, ఉన్నారు.

అధికారులతో మాట్లాడుతున్న కలెక్టర్ రవినాయక్

మాక్ ప్రదర్శన నిర్వహిస్తున్న ఎన్‌డీఆర్‌ఎఫ్ బృందం

విపత్తుల్లో అత్యవసర మెళకువలు అవసరం

• ప్రతి ఒక్కరికీ అన్ని విషయాలు తెలిసిఉండాలి : కలెక్టర్ రవినాయక్

మహబూబ్‌నగర్, జనవరి 19 : విపత్తులు సంభవించినప్పుడు ప్రతి ఒక్కరికీ అత్యవసరంగా ఎలాంటి చర్యలు తీసుకోవాలో తెలిసి ఉండాల్సిన అవసరం ఎంతైనా ఉందని కలెక్టర్ జి.రవినాయక్ అన్నారు. శుక్రవారం కలెక్టరేట్‌లో జాతీయ విపత్తుల నిర్వహణ సంస్థ అందిస్తున్న సేవల్లో భాగంగా 10వ బెటాలియన్ ఆధ్వర్యంలో జిల్లా యంత్రాంగం సహకారంతో మాక్ ఎక్సర్‌సైజ్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కలెక్టర్ రవినాయక్ హాజరై మాట్లాడారు. విపత్తులు సంభవిస్తే ప్రజలను ఎలా కాపాడాలనే విషయాలను తెలుసుకోవడం చాలా మంచి విషయమన్నారు. ఇలాంటి ప్రదర్శనలు చేయడంతో ఎంతో మందికి ఉపయోగంగా ఉంటుందన్నారు. ఎక్కడైనా విపత్తులు సంభవిస్తే జాతీయ విపత్తుల సంస్థ బృందాలు సిద్ధంగా ఉంటాయన్నారు. మాక్‌డ్రిల్ నిర్వహించినందు కు ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో జాతీయ విపత్తు నిర్వహణ సంస్థ డిప్యూటీ కమాండర్ దామోదర్‌సింగ్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్, డీఆర్‌డీవో యాదయ్య, స్పెషల్ కలెక్టర్ నటరాజ్, డీఆర్‌వో కేవీవీ రవికుమార్, జిల్లా అధికారులు తదితరులు ఉన్నారు.

ప్రతిజ్ఞ చేయిస్తున్న కలెక్టర్ శ్రీహర్ష

బాల్య వివాహాలు చేస్తే శిక్ష తప్పదు

• నారాయణపేట కలెక్టర్ శ్రీహర్ష

నారాయణపేట టౌన్, జనవరి 19: జిల్లాలో బాల్య వివాహాలను అడ్డుకునేందుకు అధికారులు సమష్టిగా కృషి చేయాలని కలెక్టర్ శ్రీహర్ష అన్నారు. శుక్రవారం పట్టణంలోని కలెక్టర్ కార్యాలయంలో స్త్రీ, శిశు, దివ్యాంగులు, వయోవృద్ధుల శాఖ ఆధ్వర్యంలో జాతీయ బాలిక దినోత్సవం సందర్భంగా ఏర్పాటు చేసిన భేటీ బచావో.. భేటీ పడావో కార్యక్రమంలో ఎస్పీ యోగేష్ గౌతమ్‌తో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ బాల్యవివాహలపై తల్లిదండ్రులకు అవగాహన కల్పించి, బాలికలకు 18 ఏండ్లు పూర్తయ్యాక వివాహం జరిపేలా అధికారులు కృషి చేయాలన్నారు. తరచూ ఓరియెంటేషన్ కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. ఎస్పీ యోగష్ గౌతమ్ మాట్లాడుతూ బాల్యవివాహాలు జరిపిస్తే పూజారిపై కూడా కేసు నమోదు చేస్తామన్నారు. జిల్లాలో షీ టీమ్‌లు బాగా పనిచేస్తున్నాయని, బాలిక మండలిపై అవగాహన చేయాలన్నారు. ప్రతి పెళ్లిని మీ సేవలో రిజిస్ట్రేషన్ చేయాలన్నారు. అనంతరం ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ మయాంక్ మిట్టల్, ఆర్డీవో రాంచందర్, డీడబ్ల్యూవో వేణుగోపాల్, జిల్లా అధికారులు దేవసేన, పద్మనళిని తదితరులు పాల్గొన్నారు.

ప్రత్యేక ఓటరు నమోదు శిబిరాలు..

ఓటరు జాబితా రూపకల్పనలో భాగంగా నూతన ఓటరు నమోదు, ఓటరు జాబితా సవరణలు, మార్పులు, తొలగింపు కోసం ఈనెల 20, 21 తేదీల్లో ప్రత్యేక ఓటరు నమోదు శిబిరాలు నిర్వహిస్తున్నట్లు కలెక్టర్ శ్రీహర్ష తెలిపారు. శుక్రవారం ఆయన కలెక్టర్ కార్యాలయంలో మాట్లాడుతూ 1 జనవరి, 2024లోపు 18 ఏండ్లు పూర్తయిన ప్రతి ఒక్కరూ నూతన ఓటరుగా పేరు నమోదు చేసుకోవాలన్నారు. దివ్యాంగులు, ట్రాన్స్‌జెండర్లు తమ వివరాలు నమోదు చేసుకొనేలా ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. బూత్ స్థాయి అధికారులు, గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ద్వారా నియమించబడిన ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేసి ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా ఓటరు జాబితా రూపొందించేలా పనిచేయాలన్నారు.

నేడు, రేపు ప్రత్యేక ఓటరు నమోదు శిబిరం

మహబూబ్‌నగర్/బాలానగర్, జనవరి 19 : ఓటరు జాబిత ప్రత్యేక సవరణ కార్యక్రమంలో భా గంగా ఈ నెల 20,21 తేదీల్లో ప్రచార కా ర్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ జి. రవి నాయక్ శుక్రవారం ప్రకటనలో తె లిపారు. జనవరి 1, 2024 నాటికి 18 సం వత్సరాలు నిండిన వారందరూ ఓటరుగా ఈ ప్రత్యేక తేదీలలో బూత్‌స్థాయి అధికారిని కలిసి ఓటరుగా నమోదు చేసుకోవాలని సూచించారు. అధికారులు ఈ ప్రత్యేక ప్రచార సవరణ కార్యక్రమాన్ని పర్యవేక్షణను పక్కాగా చేయాలని, ఫిబ్రవరి 8న తుది ఓటరు జాబితాను విడుదల చేయడం జరుగుతుందని తెలియజేశారు. అదేవిధంగా జనవరి-1, 2024 నాటికి 18 ఏండ్లు నిండిన యువతీ, యువకులు ఓటు హక్కు కోసం దరఖాస్తు చేసుకోవాలని బాలానగర్ మండల తాసీల్దార్ శ్రీనివాస్‌రెడ్డి సూచించారు. శుక్రవారం మండల కేంద్రంలోని రెవెన్యూ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ మండలంలోని ఆయా గ్రామాల్లోని పోలింగ్ కేంద్రాలతో పాటు బీఎల్‌వోలు అందుబాటులో ఉంటారని, కొత్త ఓటరు నమోదుతో పాటు తప్పొప్పులు సరిచేసుకునేందుకు దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఈనెల 20, 21న నిర్వహిస్తున్న ప్రత్యేక ఓటరు నమోదు శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

22న సీతారాముల ఆలయాల్లో విగ్రహ ప్రతిష్ఠాపన

ధన్వాడ/మరికల్, జనవరి 19 : ధన్వాడ మండలంలోని మందిపల్లిలో, మరికల్‌లోని చిత్తనూర్‌లోని ఎర్రగుట్టపై ఈనెల 22న సీతారాముల నూతన ఆలయ ప్రారంభోత్సవంతో పాటు సీతారాముల విగ్రహాల ప్రాణప్రతిష్ఠాపన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు ఆయా గ్రామాల ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. ఈనెల 20 నుంచి 22వరకు నిత్యం కార్యక్రమాలు నిర్వహించనున్నామని, 22న విగ్రహాల ప్రతిష్ఠాపనకు భక్తులు పాల్గొనాలని కోరారు.

22న కార్మికులకు దుస్తుల పంపిణీ

కోయిలకొండ, జనవరి 19 : అయోధ్యలో బలరాముడి విగ్రహ ప్రతిష్ఠను పురస్కరించుకొని, మండల కేంద్రంలోని ఆదిఆంజనేయస్వామి ఆలయంలో ఈనెల 22వ తేదీ మండలంలోని పంచాయతీ కార్మికులకు దుస్తులు పంపిణీ చేయనున్నట్లు వింజమూరు కే.రాములు శుక్రవారం తెలిపారు. అదేవిధంగా రామప్రతిష్ఠ సందర్భంగా భజన భక్తులను సత్కరిస్తామని, అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహిస్తామని పేర్కొన్నారు.

ఇన్‌స్పైర్ అవార్డ్స ఆన్‌లైన్ గడువు పొడిగింపు

నారాయణపేట రూరల్, జనవరి 19 : ఇన్‌స్పైర్ అవార్డ్స్ 2022-23 సంవత్సరానికి సంబంధించిన ప్రాజెక్టుల మనక్ యాప్‌లో ఆన్‌లైన్‌లో నమోదు గడువును ఈనెల 27 వరకు గడువు పొడిగించినట్లు డీఈవో అబ్దుల్‌గని శుక్రవారం ప్రకటనలో తెలిపారు. జిల్లాలో 28 పాఠశాలలు ఎంపికయ్యాయని, ఇతర సమాచారానికి 94401 67947 నెంబర్‌ను సంప్రదించాలన్నారు.

నేడు మండల సర్వసభ్య సమావేశం

దేవరకద్ర, జనవరి 19 : దేవరకద్ర మండల సర్వ సభ్య సమావేశాన్ని నిర్వహిస్తున్నట్లు ఎంపీపీ రమాదేవి, ఎంపీడీవో శ్రీనివాసులు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శుక్రవారం మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించే మండల సర్వ సభ్య సమావేశానికి అన్ని శాఖల అధికారులు, సర్పంచులు, ఎంపీటీసీ సభ్యులు హాజరుకావాలని పేర్కొన్నారు.

మైనార్టీ గురుకులాల్లో ప్రవేశాలకు ఆహ్వానం

మహబూబ్‌నగర్‌టౌన్, జనవరి 19: జిల్లా కేంద్రంలోని బీకే రెడ్డి కాలనీలో గల మైనార్టీ బాలుర-1 గురుకుల పాఠశాల, కళాశాలలో 5వ తరగతి, ఇంటర్ మొదటి సంవత్సరం ఎంపీసీ, బైపీసీలో ప్రవేశాలకు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని ప్రిన్సిపాల్ లూబ్బ వాహిదా అలీ జాబ్రి శుక్రవారం ప్రకటనలో తెలిపారు. ఫిబ్రవరి 6వ తేదీలోగా టీమ్రిస్ తెలంగాణ వెబ్‌సైట్‌లో దరఖాస్తు చేసుకోవాలని, వివరాలకు 733117 0828నెంబర్‌ను సంప్రదించాలన్నారు.

నేడు టెన్నికాయిట్ పోటీలు

మక్తల్ టౌన్, జనవరి 19: జిల్లా స్థాయి టెన్నికాయిడ్ పోటీలు శనివారం నిర్వహిస్తున్నట్లు నారాయణపేట జిల్లా టెన్నికాయిట్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి బి.దీప తెలిపారు. శుక్రవారం మక్తల్‌లో మీడియాతో మాట్లాడుతూ రాష్ట్ర టెన్నికాయిట్ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శుల ఆదేశాల మేరకు జిల్లా టెన్నికాయిట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో పోటీలు సాయిజ్యోతి పాఠశాల క్రీడా మైదానంలో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ పోటీలను మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరికి, జిల్లా డీవైఎస్‌వో వెంకటేశ్ శెట్టి ఆధ్వర్యంలో ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. పూర్తి వివరాలకు 7702713139 నెంబర్‌ను సంప్రదించాలని సూచించారు.

అప్రమత్తంగా ఉండాలి

నారాయణపేట, జనవరి 19 : సైబర్ నేరాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఎస్పీ యోగేశ్ గౌతమ్ శుక్రవారం ప్రకటనలో తెలిపారు. ఫోన్లలో ఆన్‌లైన్ లోన్ యాప్‌లు డౌన్‌లోడ్ చేసుకోరాదని, యాప్ నిర్వాహకులు ఫోన్‌లోనే వ్యక్తిగత సమాచారం తీసుకుంటారన్నారు. సైబర్‌నేరాలకు గురైతే 1930,100కు కాల్ చేయాలన్నారు.

పరిశుభ్రంగా పని చేయండి

మహబూబ్‌నగర్ టౌన్, జనవరి 19 : వార్డుల్లో పరిశుభ్రత ఉండేలా పనిచేయాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్రప్రతాప్ అన్నారు. శుక్రవారం పట్టణంలోని 31, 32, 33 , 34, 45 వార్డుల్లో పర్యటించి పారిశుధ్య పనులను పర్యవేక్షించారు. ప్రజలు కూడా చెత్తను రోడ్ల పక్కన వేయకుండా సహకరించాలని, ఎలా పడితే అలా డ్రైనేజీలలో పైపులను ఏర్పాటు చేయకూడదని తెలిపారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ప్రదీప్‌కుమార్, మున్సిపల్ అధికారులు, సిబ్బంది ఉన్నారు.

అయోధ్యకు చేరిన దివ్యాంగుడు

మక్తల్ టౌన్, జనవరి 19 : ఈనెల 22న రామ మందిర ప్రారంభోత్సవం సందర్భంగా శ్రీరాముడి ప్రాణప్రతిష్ఠ పూజా కార్యక్రమంలో పాల్గొనాలనే సంకల్పంతో వికలత్వాన్ని లెక్కచేయకుండా మక్తల్ మండలం సత్యవాడ గ్రామానికి చెందిన గుడ్డకుంట నారాయణ తన సహచరుడు చంద్రకాంత్‌తో కలిసి మక్తల్ నుంచి బైక్‌యాత్రగా వెళ్లి, అయోధ్య చేరుకున్నారు. ఈనెల 14న మక్తల్ నుంచి బైక్ యాత్రను ప్రారంభించాడు. మొత్తం 1500 కిలోమీటర్లు 6 రోజులపాటు ప్రయాణించి శు క్రవారం చేరుకున్నాడు. ఈ సందర్భంగా నారాయణ మాట్లాడుతూ తన జన్మ ధన్యమైందన్నారు.

గ్రామసభల నిర్వహణ ఏలా?

మాగనూరు, జనవరి 19: మండలంలో గురువారం జరుగుతున్న గ్రామసభలపై మండల విలేకరులకు ఎలాంటి సమాచారం ఇవ్వకపోవడంతో నేరుగా ఎంపీడీవో శశికళను కలిసి విలేకరులకు గ్రామ సభలపై సమాచారం ఎందుకు ఇవ్వడంలేదని ఎంపీడీవోను నిలదీయడంతో అసలు ఎంపీడీవోకే సమాచారం ఇవ్వకుండానే వివిధ గ్రామాల్లో గ్రామసభలు ఎంపీవో అధ్యక్షతన నిర్వహిస్తున్నారని ఎంపీడీవో శశికళ మండిపడ్డారు. నిర్వహిస్తున్న గ్రామసభలపై గ్రామ కార్యదర్శులను ఫోన్ ద్వారా అడిగి తెలుసుకోవాల్సిన దౌర్భాగ్యం ఎంపీవో జైపాల్ రెడ్డి వల్లే ఏర్పడిందని అన్నారు.

నర్సరీలో మొక్కలు పెంచాలి

బాలానగర్, జనవరి 19 : నర్సరీలో అన్ని రకాల మొక్కలు పెంచాలని మండల స్పెషల్ ఆఫీసర్ బాబురావు అన్నారు. వాటరింగ్ డే సందర్భంగా శుక్రవారం మండలంలోని చెన్నంగులగడ్డతండాలో నర్సరీ పనులను పరిశీలించి, మొక్కలకు నీళ్లు పట్టారు. ఈసందర్భంగా నర్సరీలో పెరుగుతున్న మొక్కల వివరాలను పంచాయతీ కార్యదర్శితో అడిగి తెలుసుకున్నారు. అంతకుముందు రోడ్లకు ఇరువైపులా నాటిన మొక్కలకు నీళ్లు పోశారు. కార్యక్రమంలో ఎంపీడీవో కృష్ణారావు ఉన్నారు.

యోగి వేమన సేవలు మరువలేనివి

కోయిలకొండ, జనవరి 19: యోగి వేమన సేవలు మరువలేనివని ఎంపీపీ శశికళ అన్నారు. శుక్రవారం మండలంలోని పారుపల్లి ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన వేమన జయంతి కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. వేమన రచించిన పద్యాలను పాఠశాల విద్యార్థులకు ఎంతో ఉపయోగపడుతాయన్నారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ విజయభాస్కర్‌రెడ్డి, వైస్ ఎంపీపీ కృష్ణయ్య, ఎంపీడీవో పాల్గొన్నారు.

పల్లె దవాఖానల్లో మౌలిక వసతులు కల్పించాలి

• జెడ్పీ చైర్‌పర్సన్ వనజాగౌడ్

నారాయణపేట, జనవరి 19: పల్లె దవాఖానల్లో ఫర్నిచర్, ఇతర మౌలిక వసతులు కల్పించాలని జెడ్పీ చైర్‌పర్సన్ వనజాగౌడ్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం పట్టణంలోని జిల్లా పరిషత్ కార్యాలయంలో చైర్‌పర్సన్ వనజాగౌడ్ అధ్యక్షతన 2వ(గ్రామీణ అభివృద్ధి), 4వ(విద్య, వైద్య సేవలు) స్థాయి సంఘాల సమావేశాలు, జెడ్పీ వైస్ చైర్మన్ సురేఖరెడ్డి అధ్యక్షతన 3వ(వ్యవసాయం), నర్వ జెడ్పీటీసీ జ్యోతి అధ్యక్షతన 5వ(స్త్రీ శిశుసంక్షేమం) స్థాయి సంఘాల సమావేశాలు నిర్వహించారు. ఆయా సమావేశాల్లో వివిధ శాఖల అధికారులు వారి శాఖలకు సంబంధించిన ప్రగతి నివేదికలను చదివి వినిపించారు. ఈ సందర్భంగా చైర్‌పర్సన్ వనజాగౌడ్ మాట్లాడుతూ కేజీబీవీలు, ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు శుభ్రమైన తాగునీరు, నాణ్యమైన ఆహారం అందించాలన్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో వైద్యులు, సిబ్బంది సమయపాలన పాటించాలన్నారు. కాన్పులు 100 శాతం ప్రభుత్వ దవాఖానల్లోనే జరిగేలా చర్యలు తీసుకోవాలన్నారు. మండల స్థాయిలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించి యువత పరిశ్రమలు స్థాపించడానికి ప్రోత్సహించాలన్నారు. ఆయా సమావేశాల్లో సీఈవో శైలజ, జెడ్పీటీసీలు రఘుపతిరెడ్డి, వెంకటయ్య, అశోక్‌కుమార్ గౌడ్, కోఆప్షన్ సభ్యులు తాజుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

సమావేశంలో పాల్గొన్న చైర్‌పర్సన్ వనజాగౌడ్, అధికారులు

అయోధ్య నుంచి కృష్ణగురుస్వామికి పిలుపు

మరికల్, జనవరి 19: అయోధ్యలో ఈనెల 22న బలరాముని విగ్రహ ప్రతిష్ఠాపన కార్యక్రమానికి అయోధ్య ఆలయ నిర్మాణ ట్రస్ట్ నుంచి మరికల్‌కు చెందిన గురుదత్త పీఠాధిపతి కృష్ణగురుస్వామికి పిలుపు అందింది. ఈ మేరకు శుక్రవారం స్వామిజీ అయోధ్యకు బయలుదేరారు. ఈ సందర్భంగా శుక్రవారం దత్తాత్రేయ ఆలయంలో విశ్వహిందూ పరిషత్ సభ్యులు కృష్ణగురుస్వామిని ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్ నాయకులు కుసూరి రవి, నిఖిల్, విజయ్, మహేశ్, భక్తులు పాల్గొన్నారు.

కృష్ణగురుస్వామిని సన్మానిస్తున్న నాయకులు

ఎస్జీటీ ఉపాధ్యాయినికి కలెక్టర్ ప్రశంసలు

ఊట్కూర్, జనవరి 19: మండల కేంద్రానికి చెందిన ఎస్జీటీ ఉపాధ్యాయిని అనితను కలెక్టర్ కోయ శ్రీహర్ష ప్రశంసించారు. స్థానిక జీపీఎస్‌లో ఆంగ్ల బోధనోపాధ్యాయినిగా ఆమె పని చేస్తున్న ఆమె, మండలంలో ఆర్పీగా, ఉపాధ్యాయులు ఆంగ్లంలో పట్టు సాధించేందుకు శిక్షణ ఇస్తున్నారు. ఈక్రమంలోనే ఉత్తమ ఆర్పీగా జిల్లా విద్యాశాఖ అధికారులతో పలుమార్లు ప్రశంసలు పొందారు. విద్యార్థులకు అర్థవంతంగా బోధించేందుకు ఆమె నిరంతర కృషిని గుర్తిస్తూ శుక్రవారం కలెక్టర్ నుంచి ఆమెకు పోస్టు ద్వారా ప్రశంస పత్రం పంపారు. ఈసందర్భంగా పాఠశాల హెచ్‌ఎం శ్రీవిద్య, సహచర ఉపాధ్యాయులు ఆనితకు అభినందనలు తెలిపారు.

ర్యాగింగ్‌కు పాల్పడితే కఠిన చర్యలు

మాగనూరు, జనవరి 19: ర్యాగింగ్‌కు పాల్పడితే చట్టప్రకారం కఠిన చర్యలు తప్పవు అని ఏఎస్ఐ శ్రీదేవి అన్నారు. మాగనూరులోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో షి టీమ్ ఇన్‌చార్జ్ ఏఎస్ఐ ఆధ్వర్యంలో షీ టీమ్ పోలీసులు విద్యార్థులకు ఈవ్ టీజింగ్, ర్యాగింగ్, గుడ్ టచ్ బాడ్ టచ్ అమ్మాయిలను వేధింపులు, చదువుపై శ్రద్ధ, గోల్ సెట్టింగ్, సెల్ ఫోన్ వినియోగం వల్ల ఏర్పడే అనర్థాలు మొదలగు విషయాలపై గురువారం అవగాహన కల్పించారు. కార్యక్రమంలో పాఠశాల హెచ్‌ఎం నర్సింలు, పాఠశాల బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

పరిసరాలు శుభ్రంగా ఉంచాలి

నారాయణపేట టౌన్, జనవరి 19: వసతి గృహంలో పరిసరాలు, వంటగదులు పరిశుభ్రంగా ఉంచాలని జిల్లా బీసీ సంక్షేమశాఖ అధికారి కృష్ణమాచారి సూచించారు. శుక్రవారం సాయంత్రం గాంధీనగర్‌లోని బాలికల కళాశాల వసతి గృహాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పరిసరాలు, వంటగది, రికార్డులను పరిశీలించి అనంతరం విద్యార్థులతో మాట్లాడారు. విద్యార్థులకు అందుబాటులో ఉంటూ మెనూ ప్రకారం భోజనం అందించాలని వార్డెన్‌కు సూచించారు. కార్యక్రమంలో వార్డెన్ మంజుల పాల్గొన్నారు.

వందశాతం ఉత్తీర్ణత తేవాలి

మహ్మదాబాద్, జనవరి 19: ప్రభుత్వ పాఠశాలలో చదివే ప్రతి విద్యార్థి పదవ తరగతి తప్పనిసరిగా ఉత్తీర్ణులు కావాలని జిల్లా విద్యాధికారి రవీందర్ తెలిపారు. శుక్రవారం మండల పరిధిలోని నంచర్ల, జూలపల్లి, మహ్మదాబాద్ ఉన్నత పాఠశాలలను డీఈఓ రవీందర్ సందర్శించారు. ప్రతి విద్యార్థి పదవ తరగతిలో తప్పని సరిగ్గా ఉత్తీర్ణులు కావాడానికి ప్రధానోపాధ్యాయులు, సబ్జెక్టు టీచర్లు కృషి చేయాలని తెలిపారు. పాఠశాల విద్యా కమిటీ ఎన్నికలు రాజకీయాలకతీతంగా నిర్వహించాలని తెలిపారు.

వైద్యసిబ్బందిని భర్తీ చేయాలి

జడ్చర్లటౌన్, జనవరి 19 : జడ్చర్లలోని ప్రభుత్వ ఏరియా దవాఖానకు వంద పడకల సామర్థ్యానికి అనుగుణంగా తక్షణమే అన్ని రకాల వైద్య సిబ్బందిని నియమించాలని తెలంగాణ మెడికల్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు సత్యనారాయణరెడ్డి ప్రభుత్వాన్ని కోరారు. శుక్రవారం జడ్చర్లలోని వంద పడకల దవాఖాన ఆవరణలో తెలంగాణ మెడికల్ ఎంప్లాయిస్ యూనియన్, తెలంగాణ మెడికల్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో 2024 సంవత్సర క్యాలెండర్లను ఆర్‌ఎంవో డాక్టర్ హరినాథ్, డాక్టర్ రాఘవేందర్ చేతుల మీదుగా ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఎంప్లాయీస్ యూనియన్ ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు మధుసూదన్‌రెడ్డి, కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ సభ్యులు పాల్గొన్నారు.

వృత్తిపై నిబద్ధత ఉండాలి

నారాయణపేట, జనవరి 19: పోలీస్ స్టేషన్‌లో పనిచేసే రిసెప్షన్ అధికారులు వృత్తిపట్ల నిబద్ధత, క్రమశిక్షణ, సమయపాలన, యూనిఫాం నీట్‌టర్న్ అవుట్ కలిగి ఉండాలని ఎస్‌బీ సీఐ శ్రీకాంత్‌రెడ్డి అన్నారు. శుక్రవారం పట్టణంలోని ఎస్పీ కార్యాలయంలోని శిక్షణ కేంద్రంలో రిసెప్షన్ అధికారులకు ఒకరోజు శిక్షణ అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఫిర్యాదులు, సమాచారం, సహాయం కోసం వచ్చే వారితో మర్యాద పూర్వకంగా వ్యవహరించాలన్నారు. సమస్యలతో వచ్చే వారికి భద్రతాభావాన్ని, విశ్వాసాన్ని పెంపొందిస్తూ, ప్రజలందరికీ పోలీస్ వ్యవస్థపై నమ్మకం, విశ్వాసం కలిగేలా చూడాలన్నారు. పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని, తను నిర్వహించే సిస్టం రికార్డులను క్రమపద్ధతిలో ఉంచుకోవాలన్నారు. కార్యక్రమంలో ఐటీ కోర్ టీం శ్రీనివాసులు, రమేశ్, శ్రీజ, కిరణ్ పాల్గొన్నారు.

పోలీసు కళాబృందం అవగాహన

మూసాపేట(అడ్డాకుల), జనవరి 19 : సురక్ష పోలీసు కళాబృందం సభ్యులు శుక్రవారం తమ ఆట, పాటలతో మండలంలోని కందూరు పాఠశాలలో అవగాహన సదస్సు నిర్వహించారు. ఎస్పీ ఆదేశానుసారం వారు ఈ అవగాహన సదస్సు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో జిల్లా సురక్ష పోలీసు బృందం సభ్యులు, ఆధ్యాపకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.